RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 289 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | ఆదివారం 6 - 9 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు: బండి సంజయ్

**హైదరాబాద్,సెప్టెంబర్,5:**
ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడు తూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉ న్నప్పటికీ అర్థాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శు భాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు.

### కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది - రాంచందర్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్,5: సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోం దని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూము లను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు.

## ఢిల్లీని ముంచెత్తిన భారీ వర్షం.. రెడ్ అలర్ట్ జారీ..!

*ఢిల్లీ-ఎన్‌సీఆర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు - వాతావరణ శాఖ నుంచి రెడ్ అలర్ట్ జారీ లోతట్టు ప్రాంతాలు జలమయం, విమాన సేవలకు అంతరాయం - ప్రయాణికులు ముందుగానే విమాన వివరాలు చూసుకోవాలని సూచన - రేపటి నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం*



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,5:**
దేశ రాజధాని ఢిల్లీతో పాటు దాని పరిసర ప్రాంతాలను (ఎన్‌సీఆర్) శనివారం ఉదయం కూడా కుండపోత వర్షంముంచెత్తింది. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమవడంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. వర్షాల వల్ల ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం కలగడంతో పాటు,విమాన సర్వీసులపై కూడా ప్రభా వం పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి విమానయాన సంస్థలు ప్రయాణికులకు పలు సూచనలు జారీ చేశాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల విమాన సర్వీసులు ఆలస్యమయ్యే అవకాశం ఉందని, ప్రయాణికులు తమ విమాన ప్రయాణ స్థితిగతులను ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో విమానాశ్రయానికి చేరుకోవడానికి అదనపు సమయం పట్టవచ్చని హెచ్చరించాయి. అయితే, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో విమాన రాకపోకలు ప్రస్తుతానికి సాధారణంగానే కొనసాగుతున్నా యనివిమానాశ్రయ నిర్వహణ సంస్థ జీఎంఆర్ స్పష్టం చేసింది. నగర పరిధిలోని కన్నాట్ ప్లేస్ ఔటర్ సర్కిల్, గీతా కాలనీ, అక్బర్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి.

## కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్ పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం

**కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు స్పందన లేదన్న వార్తల్లో నిజం లేదన్న కేంద్రం**
**ఆరోపణలను ఖండించిన కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ**
**ఇప్పటికే టీఎఫ్ఎల్, ఎన్‌టీపీసీల నుంచి దరఖాస్తులు వచ్చాయని వెల్లడి**
**2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ లక్ష్యం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,5:**
దేశంలో కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి ఆదరణ కరవైందంటూ వస్తున్న కథనాలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. రూ. 37,500 కోట్ల ప్రోత్సాహకాలతో కూడిన ఈ పథకానికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న ప్రచారాన్ని కేంద్రం తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని,ఇటువంటి అసత్య ప్రచారాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేవని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రక టనలో స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ పథకం కింద తాల్చేర్ ఫెర్టిలైజర్స్



లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్‌టీపీసీ నుంచి దరఖాస్తులు అందినట్లు వెల్లడించింది. ఈ పథకానికి సం బంధించిన తొలి విడత దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 7తో ముగియ నుందని ఈ సందర్భంగా గుర్తుచేసి ంది. ఈ పథకం ద్వారా దేశవ్యాప్త ంగా దాదాపు 25 ప్రాజెక్టులు ఏర్పా టవుతాయని,తద్వారా సుమారు రూ. 2.5 లక్షల కోట్ల నుంచి రూ. 3లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి పైగా ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇంధన అవసరాల కోసం దిగు మతులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ను గ్యాసిఫికేషన్ ప్రక్రియ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్య క్షతన కేంద్ర మంత్రివర్గం ఈ ఏడాది మే నెలలో ఈ ప్రతిష్ఠాత్మక పథకానికి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

## నగ్న పూజల పేరుతో మోసం..

**విదేశీ మహిళను బ్లాక్‌మెయిల్ చేసిన జ్యోతిష్కుడు అరెస్ట్ - నగ్న పూజల పేరుతో విదేశీ మహిళకు వేధింపులు - చిలుక జోస్యం చెప్పి నమ్మించిన ఇసక్కిముత్తు - వీడియో కాల్ రికార్డు చేసి డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ - బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్**

**చెన్నై,సెప్టెంబర్,5:**
వీడియో కాల్‌లో ఓ విదేశీ మహిళతో నగ్నంగా పూజలు చేయించి, ఆ దృశ్యాలను రికార్డు చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన ఓ జ్యోతిష్కుడిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, కెనడాకు చెందిన 37 ఏళ్ల మహిళ ఇటీవల తమిళనాడు పర్యటనకు వచ్చారు. ఈ క్రమంలో చెన్నైలోని బెసెంట్ నగర్ బీచ్‌లో ఆమెకు చిలుక జోస్యం చెప్పే ఇసక్కి ముత్తుఅనే వ్యక్తి పరిచయమయ్యాడు. ఆమె జాతకం చూస్తున్నట్లు న టించిన నిందితుడు, "మిమ్మల్ని గతంలో టీవీలో చూశాను, నేను చెప్పినట్లు చేస్తే మీరు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారు" అని ఆమెను నమ్మబలికాడు. అనుకున్నది సాధించాలంటే నగ్నంగా ఒక ప్రత్యేక పూజ నిర్వహించాలని, వీడియో కాల్ ద్వారా కూడా దీనిని చేయవచ్చని ఆమెకు సూచించాడు. అతని మాటలను నమ్మిన బాధితురాలు వీడియో కాల్‌లో నగ్నంగా పూజలో పాల్గొన్నారు. ఇందుకు గానుఆమె నుంచి రూ.20,000 వసూలు చేశాడు. కొద్దిరోజుల తర్వాత



ఆమెకుఫోన్ చేసిన నిందితుడు, తన వద్ద ఉన్న నగ్నవీడియోను సోషల్ మీడియాలో విడుదల చేస్తానని, అలా చేయకూడదంటే డబ్బు ఇవ్వాలని బెదిరించడం ప్రారంభించాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు బుధవారం మాంబలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడు ఇసక్కిముత్తును అరెస్ట్ చేశారు.

## విద్యాశాఖలో కీలక మార్పులు..

**టీచర్ల సమస్యలపై సీఎం రేవంత్ హామీ - పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్ - బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం - రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ - సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్ - పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ**



**హైదరాబాద్,సెప్టెంబర్,5:**
విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని తెలంగాణ ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉ పాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.
తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉ పాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు.
పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరి స్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు.

## రేవంత్ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ...

### లక్కీ లాటరీ సీఎం రేవంత్‌ను కూల్చే రోజులు త్వరలోనే ఉన్నాయి : కేటీఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్,5:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ యువతకు స్కిల్ లేదనడా నికిరేవంత్ రెడ్డికి ఏఅర్హత ఉందని, ఆయన స్వయంగా ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలపై బీఆర్ఎస్ నిర్వహించిన 'యువభేరి' సభలో పాల్గొన్న కేటీఆర్, కేవలం లక్కీ లాటరీ తగలడం వల్లే రేవంత్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీనే గడగడలాడించిన తెలంగాణ యువశక్తికి రేవంత్ రెడ్డి ఓలెక్కే కాదన్నారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వడం మానేసి లూటీఫికేష న్లునడుపుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనా మా చేయాలంటున్న కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తె



లంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాలా, లేక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసిన 420రకాల మోసాలకు గానురేవంత్ రెడ్డి 420 సార్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే రీతిలో భూములను దోచుకుంటున్నాయి : కిషన్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్,5:**
భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వేధిస్తోందని కేంద్రమ ంత్రి కిషన్ రెడ్డిఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలోనూ ధరణి పేరుతో భూములు దోచుకున్నారని అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ మహా ధర్నా జరిగింది. రైతుల సమస్యలపై బిజెపి పోరుబాట సాగింది. నిషేధిత భూసమస్యలపై బిజెపినేతలు గళమెత్తారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 22ఎకింద వారిభూములు పెట్టిన విష యం చాలామంది ప్రజలకు తెలియదని, 22ఎపేరుతో ప్రజల ఆస్తులను దోచుకుంటున్నారని విమర్శించారు. పట్టాలుఅనుమతులు ఉన్న భూము లను కూడా 22ఎ కింద పెట్టారని, ప్రజల భూములను దోచుకోవడమే కాదు.. ప్రభుత్వ భూములను అమ్మేస్తున్నారని మండిపడ్డారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి : పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,సెప్టెంబర్,5:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయనఅభిప్రాయపడ్డారు. ఈ విషయ మైఈనెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజ కవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు.
ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతు న్నామని మంత్రి స్పష్టం చేశారు.
ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తా మని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## నాగ్‌పూర్‌లో దారుణం
## వంట చేయలేదని భార్యను చంపిన భర్త



**నాగ్‌పూర్,సెప్టెంబర్,5:**
నాగ్‌పూర్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. డ్యాన్స్ క్లాస్‌కు వెళ్లాలనే ఉద్దేశంతో వంట చేయడానికి నిరాకరించిన భార్యను భర్తకిరాతకంగా హత్య చేశాడు. ఈ సంఘటనకు సంబంధించిన వా స్తవాలు పోస్టుమార్టం నివేదిక ద్వారా వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే, కృష్ణ లాల్ యాదవ్ (41) పని ముగించుకుని ఇంటికి చేరుకు న్నాక,భార్య యామిని (38)ని తనకు, ఇద్దరు పిల్లలకు భోజనం సిద్ధం చేయమని కోరాడు. అయితే, తమ హౌసింగ్ సొసైటీలో నిర్వహించే డ్యాన్స్ క్లాస్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతున్న యామిని వంట చేయడానికి నిరాకరించింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచే సుకుంది. మద్యం మత్తులో ఉన్న కృష్ణ లాల్ ఆవేశంతో ఊగిపోతూ, పిల్లల కళ్లెదుటే యామిని మెడ, పొత్తికడుపు భాగాలపై విచక్షణారహితం గా దాడిచేశాడు. దాడి జరిగిన కొద్దిసేపటికే యామిని ఆరోగ్య పరిస్థితి విషమించింది. తీవ్రమైన అంతర్గత గాయాల కారణంగా కడుపు భాగం ఉబ్బిపోవడంతో ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ యామిని మరణించింది. పోలీసులు తొలుత దీనిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదికలోమెడ ఎముక విరగడం,గొంతు నులిమిన గుర్తులు ఉండట ంతో పాటు ప్రేగులకు తీవ్ర గాయాలైనట్లు తేలింది. దీంతో పోలీసులు ఈ కేసును హత్యగా మార్చి నిందితుడు కృష్ణ లాల్‌ను అరెస్ట్ చేశారు. గతంలోనూ వారిమధ్య గొడవలు జరిగేవని, అయితే అది తమ కుటుం బ వ్యవహారమని, ఎవరూ జోక్యం చేసుకోవద్దని యామిని కోరడంతో తాము దూరంగా ఉన్నామని ఆమె సోదరుడు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సంపాదకీయం

## అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి-2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్‌సి, ఎస్‌టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింద్ణి. దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్‌సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే-2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండవే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా?నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్శిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా?నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశ్‌పాండే కమిటీ సిఫార్సు చేసినట్లుగా ఆరోపణను నిరూపించాల్సిన బాధ్యతను సంస్థలపైనే ఉంచాలి. యుజిసి సలహా కమిటీకి మించి స్వయంగా విచారణ చేపట్టే అధికారాలు సుమోటో కలిగిన జాతీయ పర్యవేక్షణ కమిషన్ ఉండాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళు గడుస్తున్నా కులం పేరుతో వివక్ష కొనసాగుతుండం దారుణం. సంఘ్? పరివార్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలను రుద్దుతూ సమాజాన్ని కులాల వారీగా విభజిస్తోంది. అంతటి వివక్షను రూపుమాపేందుకు మొదటి అడుగు వేస్తూనే దుర్వినియోగం అవుతాయనే సాకు చెప్పి మార్గదర్శకాలు రద్దు చేయాలని అనేక ఆందోళనలు చేయడం సిగ్గుచేటు. దీనికి స్వయంగా బిజెపి నాయకులు నిరసనకారులకు మద్దతు తెలియజేయడం వారి అసలు ఉద్దేశాన్ని తెలుపుతున్నది.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# ప్రేమ పాశానికి భగ్న ప్రేమికుడు బలి...!




నందిగామ: యువతి ప్రేమను నిరాకరించిందనే తీవ్ర మనస్థాపంతో యువకుడు సిలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మధ్యాహ్నం నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో చోటు చేసుకుంది. నందిగామ సిఐ వీరబాబు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బిహార్ రాష్ట్రానికి చెందిన సూరజ్ కుమార్ (19) అనే యువకుడు గత మూడు నెలల క్రితం నందిగామ సమీపంలో ఉన్న ఎంఎస్ఎన్ పరిశ్రమలో రోజువారి కూలీ పనికోసం వచ్చినట్లు తెలిపారు. మేకగూడ గ్రామంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని పనిచేసుకుంటూ ఉన్నట్లు సిఐ వివరించారు. బిహార్ రాష్ట్రంలో సూరజ్ కుమార్ నివసిస్తున్న గ్రామంలోనే ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు, ఆ యువతి ప్రేమను నిరాకరించడంతోనే తీవ్ర మనస్థాపం చెంది ఫ్యాన్‌కు తువాలతో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు సిఐ వీరబాబు తెలిపారు. లేబర్ కాంట్రాక్టర్ రాంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. బిహార్ రాష్ట్రానికి చెందిన సూరజ్ కుమార్ (19) అనే యువకుడు గత మూడు నెలల క్రితం నందిగామ సమీపంలో ఉన్న ఎంఎస్ఎన్ పరిశ్రమలో రోజువారి కూలీ పనికోసం వచ్చినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వివరించారు.

## ఆర్థిక, సామాజిక పరివర్తనకు చైనా నేతృత్వం




న్యూఢిల్లీ : లక్షలాది మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చి పేదరికాన్ని సమూలంగా నిర్మూలించ డానికి కృషి చేశారంటూ చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ అభినందించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి ఆ పార్టీ కృషి చేస్తున్నదని ప్రశంసించారు. అద్భుతమైన ఆర్థిక, సామాజిక పరివర్తనకు చైనా నాయకత్వం వహిస్తోందని అన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ 105వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ చైనా ఎంబసీ ఏర్పాటు చేసిన సెమినార్‌లో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్ కుమార్ సహా ఇతర వామపక్ష నేతలు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్‌లో ఎంఎ బేబీ మాట్లాడుతూ, చైనా కమ్యూనిస్టు పార్టీకి, నాయకత్వానికి, చైనా ప్రజలకు అభినందనలు తెలియచేశారు.


## రాకెట్ బూస్టర్‌ను భద్రంగా సేకరించిన చైనా



పునర్వినియోగ సామర్థ్యమున్న రాకెట్ బూస్టర్‌ను చైనా తొలిసారిగా నియంత్రిత పద్ధతిలో భద్రంగా తిరిగి సేకరించింది. దాన్ని తదుపరి అంతరిక్ష ప్రయోగాల్లో వినియోగించనుంది. పునర్వినియోగ వాహకనౌకలను వినియోగంలోకి తెచ్చే దిశగా ఇది చైనాకు పెద్ద ముందడుగు. దీనివల్ల అంతరిక్ష ప్రయోగ ఖర్చులు తగ్గుతాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ 2015 డిసెంబరులో బూస్టర్‌ను తొలిసారిగా రికవర్ చేసింది.

అదే తరహాలో.. ప్రయోగానంతరం బూస్టర్‌ను నిట్టనిలువుగా ల్యాండ్ చేయించేందుకు గత డిసెంబరులో చైనాకు చెందిన రెండు పునర్వినియోగ రాకెట్లపై ప్రయోగాలు జరిగాయి. అయితే అవి విఫలమయ్యాయి. తాజాగా ప్రయోగించిన లాంగ్ మార్చ్-10బి రాకెట్.. పేలోడ్‌ను నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో రాకెట్ నుంచి వేరైన మొదటి దశ బూస్టర్ భూమికి తిరిగొచ్చింది. నెట్ క్యాప్చర్ వ్యవస్థను ఉపయోగించి సముద్రంలో ఏర్పాటు చేసిన వేదికపై చైనా ఇంజినీర్లు దీన్ని ఒడిసిపట్టగలిగారు.


## ఇరాన్ పౌరుల కోసం విరాళాలు..
## సౌదీలో ఇద్దరు భారతీయుల అరెస్ట్



ఇరాన్ పౌరులకు సాయం చేయబోయి ఇద్దరు భారతీయ సోదరులు విదేశంలో చిక్కుల్లో పడ్డారు. టెహ్రాన్ ఎంబసీకి విరాళం పంపడంతో వారిని సౌదీ అరేబియా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాకు చెందిన మహమ్మద్ జాఫర్ ఐదేళ్ల కిందట ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వలస వెళ్లాడు. కొన్నాళ్లకు అతడి సోదరుడు మహమ్మద్ రహీబ్‌ను కూడా తీసుకెళ్లాడు. ఇటీవల పశ్చిమాసియాలో యుద్ధం వేళ ఇరాన్ (×తీుఖఅ) పౌరులకు సాయం చేయాలని జాఫర్‌ను అతడి తల్లి కోరారు. దీంతో భారత్‌లోని ఇరాన్ దౌత్యకార్యాలయ బ్యాంకు ఖాతాకు అతడు 200 రియాల్స్ నగదును విరాళంగా ఇచ్చాడు. అయితే, ఆ డబ్బును తన సోదరుడు రహీబ్ ఫోన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశాడు.

ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ విషయం తెలుసుకున్న సౌదీ అరేబియా భద్రతా సిబ్బంది మార్చి 27న రహీబ్‌ను అరెస్టు చేసి విచారణ జరిపారు. మూడు రోజుల తర్వాత జాఫర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు ఎక్కడున్నారో తెలియరాలేదు. దీంతో భారత్‌లోని వీరి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తూ కేంద్రాన్ని సాయం కోరారు. తమ కుమారులను విడిపించాలని విదేశాంగ శాఖను అభ్యర్థించారు. ఈ ఘటనపై రియాద్‌లోని భారత ఎంబసీ అధికారులు స్పందించారు. భద్రతా సంబంధిత వ్యవహారాల్లో జాఫర్, రహీబ్‌లను సౌదీ పోలీసులు అరెస్ట్ చేశారని, దీనిపై ఆ దేశ విదేశాంగ శాఖను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

## 200 ఏళ్ల క్రితం నీలి రంగులో సూర్యుడు..బయటపడిన రహస్యం



దాదాపు 200 సంవత్సరాల క్రితం సూర్యుడు నీలి రంగులో కనిపించాడు. అయితే, చాలా కాలంగా రహస్యంగ ఉన్న ఈ సైన్స్ దృగ్విషయాన్ని శాస్త్రవేత్తలు ఛేదించారు. 1831లో భూమిపై సంభవించిన భారీ అగ్నిపర్వత విస్ఫోటమే ఇందుకు కారణమని వారు తేల్చారు. అగ్నిపర్వతం పేలుడు నుంచి ఎగసిపడిన సల్ఫర్ డయాక్సైడ్ భూ వాతావరణంలోకి ప్రవేశించి భారీగా విస్తరించి మేటలు వేసిందని, అందుకే భూమి నుంచి చూస్తే సూర్యుడు నీలి రంగులో కనిపించాడని శాస్త్రవేత్తలు తేల్చారు. అగ్నిపర్వతం విస్ఫోటం కారణంగానే ఆ ఏడాది భూగ్రహంపై వాతావరణం చల్లబడిందని, విచిత్రమైన కొన్ని మార్పులు సంభవించాయని వారు వివరించారు. ఈ మేరకు 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' (పిఎన్ఎఎస్) జర్నల్‌లో ఒక అధ్యయనం ప్రచురితమైంది.

స్కాట్లాండ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సెయింట్ ఆండ్రూస్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ విషయాలను నిర్ధారించారు. 1831లో వాతావరణ రికార్డులు అన్నింటినీ విస్తృతంగా విశ్లేషించిన తరువాత వారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అగ్నిపర్వతం నుంచి, మంచు అంతర్భాగం నుంచి సేకరించిన రెండు బూడిదలను ల్యాబ్‌లో కలిపి విశ్లేషించగా అసలు విషయం బయటపడిందని అధ్యయన సహ రచయిత విల్ హచిసన్ తెలియజేశారు. సూర్యుడు నీలి రంగులో కనిపించడానికి కారణాన్ని తెలుసుకున్నామని ఆయన చెప్పారు. కాగా, ప్రస్తుతం రష్యా, జపాన్ మధ్య వివాదాస్పద భూభాగంలో ఉన్న సీముషీర్ ద్వీపంలోని 'జవారీట్‌స్కీ' అనే అగ్నిపర్వతం 1831లో పేలింది. ఆ ప్రకృతి విపత్తుకు సంబంధించిన వివరాలణు ఎవరూ రాతపూర్వకంగా నమోదు చేయలేదు. విస్ఫోటం సంభవించిన ద్వీపం చాలా దూరంలో ఉండడం, ఆ ప్రాంతంలో జనావాసాలు కూడా లేకపోవడతో ఆ రోజుల్లో ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

# ఐదేళ్లలోపు పిల్లల మరణాలను తగ్గించండి

**నిజామాబాద్ వైద్య విభాగం సెప్టెంబర్ 5 ( ప్రజా గళం)**ఐదేళ్ల లోపు పిల్లల మరణాలను తగ్గించాలని జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాల పై సమీక్షను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల లో, చిన్నపిల్లల్లో ప్రమాదకర లక్షణాలను ముందే గుర్తించాలని, బాలింతలను క్రమం తప్పకుండా వారి ఇంటి వద్ద ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎంసీపీ కార్డును ప్రతినెల అప్డేట్ చేయాలని, గర్భిణీలందరినీ నాలుగు చెకప్ లు వైద్యుని చేత చేయించాలని, సమాచారాన్ని ప్రతి గర్భిణీ స్త్రీ నుండి సేకరించాలన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీని,ప్రతి బాలింతని ఫాలోఅప్ విజిట్స్ లో తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించాలన్నారు. వేరే ప్రాంతాల నుండి తల్లి గారి ఇంటికి వచ్చిన మన వద్ద నుండి వేరే ప్రాంతానికి వెళ్లిన మదర్ ఇన్, మదర్ ఔటు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. తద్వారా ఫాలోఅప్ సక్రమంగా నిర్వహించి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని అన్నారు. ఎం సి పి కార్డును తూచ తప్పకుండా అనుసరించినట్లయితే ఫలితాలు ఉ ంటాయన్నారు. ప్రథమ చికిత్స కిట్టును ఎమర్జెన్సీ కిట్టును అందరివద్దా అందుబాటులో ఉండాలని, బిడ్డకు బిడ్డకు మధ్య వ్యత్యాసం పాటించేలా అవగాహన కలిగించాలని శాశ్వత, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కౌన్సిలింగ్ చేసి అంతరా ,ఐయుడి పిపీఐయుసిడి ,వాడేలా చూడాలన్నారు. అంతిమంగా మన చేతిలో ఉండి ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా కాపాడదగ్గ ప్రాణాలు అన్నిటిని కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈరోజు డొంకేశ్వర్, కిసాన్ నగర్, పాన్గల్లి, పోచంపాడు,రెంజల్, జక్రంపల్లి , వినాయక్ నగర్ , గోవింద్ పెట్ , ఇందల్వాయి, వేల్పూర్ ,మోస్ర



మొత్తం11పీహెచ్సీల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు,ఆశాల ను సమీక్షించడం జరిగింది. ప్రతి నెల గర్భిణీ స్త్రీలను పరీక్షించడం, కౌన్సిలింగ్ చేయడం ప్రమాదకర లక్షణలు కలవారిని, ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరగాలన్నారు. రక్తహీనత, బిడ్డకు బిడ్డకు మధ్య మూడు సంవత్సరాలు విరామం ఉండాలని దీనికోసం కుటుంబనియంత్రణ తాత్కాలిక పద్ధతులు అయినా ఐయూసీడీ, అంతర ఇంజక్షన్, పీపీ ఐ యు సి డి ఉపయోగించలన్నారు , శాశ్వత కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు. అందుకోసం రెండు సంవత్సరాల డెలివరీ రికార్డు ఆధారంగా జాబితాను తయారు చేసి వారికి అవగాహన, కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఇందుకోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మొదలగు శాఖల సహకారం తీసుకోనీ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు , డాక్టర్ నిరూప రెడ్డి, డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలను నియంత్రించాలని, తల్లిపాల ప్రాముఖ్యతపై, ప్రసవానంతరం గంటలోపు ముర్రిపాల ప్రాముఖ్యతపై వివరించాలన్నారు. గర్భిణీ స్త్రీ బరువు పెరుగుదలను ప్రతినెలా సమీక్షించాలన్నారు. ప్రసవానంతరం ఏడవ నెల తర్వాత శిశువులకు అనుబంధ ఆహారంపై బాలింతలకు అవగాహన కలిగించాలని అన్నారు. స్త్రీ వైద్య నిపుణులు , మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సీబీపీ, హిమగ్లోబిన్ ,బిపి రికార్డు ,హైట్, వెయిట్ను పరీక్షించాలని కనీసం నాలుగు సార్లు వైద్యుని చేత పరీక్షించాలన్నారు. ప్రమాదకర లక్షణాల గర్భిణీ గుర్తింపు, తల్లిపాల ప్రాముఖ్యత, బరువు పెరుగుదల పై సమీక్ష, తాత్కాలిక పద్ధతులను ఉపయోగించడం, అంబులెన్స్ సేవలు విస్తృతంగా అందుబాటులోకి తెచ్చి ఉపయోగించడం, శాశ్వత కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ ఎం అశోక్ , స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఉమా, , పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నవీన్ , డాక్టర్ నిరూప రెడ్డి,డాక్టర్ వనిత, డాక్టర్ ప్రియాంక, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ రవీందర్, డాక్టర్ విద్య, డాక్టర్ సికందర్ నాయక్ , డాక్టర్ నవ్య, డాక్టర్ శేఖర, సిడిపిఓలు , డి హెచ్ ఈ లు గన్పూర్ వెంకటేశ్వర్లు,మనోహర్, వివిధ పీహెచ్ సి ల వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో ఎమ్మెల్సీ అంజిరెడ్డిని,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటిని కలిసిన బోధన్ పట్టణ బిజెపి నాయకులు....





**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 5:(ప్రజా గళం)**బోధన్ పట్టణ బిజెపి నాయకులు హైదరాబాద్ లో పలువురు బిజెపి నాయకుల ను శు క్రవారం కలిశారు. భాగ్యనగరంలో బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డిని,అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బోధన్ నియోజకవర్గం నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డిల వేరు వేరుగా వారి నివాసంలో బిజెపి బోధన్ పట్టణ మాజీ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.వారిని కలిసిన వారిలో పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ మెడలు వంచే వరకు పోరాటం

**-ఛలో ఇందిరాపార్క్ దీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ సిటీ , సెప్టెంబర్ 5(ప్రజాగళం )** రాష్ట్రంలోని రైతులు, అమాయకుల భూములను రాష్ట్ర ప్రభుత్వం 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన దీక్షకు ఇందూరు నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ మెడలు వంచే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అమాయక ప్రజల భూములతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని 22 ఏ చట్టం చెబితే... ఈ ప్రభుత్వం మాత్రం రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అంతకుముందు దీక్షకు వెళ్లే వాహనాలకు ఇందలవాయి టోల్గేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.

# బోధన్ లో నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టురట్టు

**- ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు.**

**- మీడియా సమావేశంలో సీపీ సాయి చైతన్య**

**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 5( ప్రజా గళశీ)** మీసేవ కేంద్రంగా ఫేక్ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. నకిలీ సర్టిఫికెట్లతో పాటు వాటిని తయారు చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు.బోధన్ పట్టణంలో నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. బోధన్ పట్టణం రాకాసిపేట్ సహారా మీ సేవ కేంద్రంగా నకిలీ ప్రభుత్వ సర్టిఫికెట్లు తయారీ నిర్వహకుల గుట్టు రట్టు చేశా మన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ ఏసిపి శ్రీశైలం, సీసీఎస్ సిబ్బంది, బోధన్ సిబ్బంది కలిసి రాకాసిపేట్ పెద్ద మసీదు దగ్గర సహారా మీ సేవ కేంద్రంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో మీసేవ ఆపరేటర్ షేక్వసీమ్ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని దురాశతో గత రెండు సంవత్సరాల నుంచి మీసేవ యజమాని మహమ్మద్ ముక్రమ్ ఇతరులతో కలిసి తన మీసేవ సెంటర్ లో, ఇంటిదగ్గర నకిలీ మీసేవ సర్టిఫికెట్లు తయారుచేసి ఇస్తున్నాడని, ఈ సర్టిఫికెట్లపై సంబంధిత రబ్బర్ స్టాంపులు వేసి ఒరిజినల్ సర్టిఫికెట్ల లాగా ఇస్తున్నారన్నారు. ఒక్కో సర్టిఫికెట్ కు రూ.5000 నుంచి పదివేల వరకు వసూలు చేసి పంచుకునే వారని, ఆ సర్టిఫికెట్లను తీసుకున్న వారు మోసపూరితంగా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుటకు నకిలీ సర్టిఫికెట్లను ఉపయోగించినట్లూ విచారణలో వెల్లడైందన్నారు. మీసేవ కేంద్రాలలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నకిలీ సర్టిఫికెట్లు ఏలాంటి లబ్ధి కోసం ఉ పయోగిస్తున్నారనే విషయాన్ని దర్యాప్తు చేస్తామన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి పొందిన వారి నుంచి రికవరీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నట్లు అనుమానం వస్తే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.నిర్వాహకుల నుంచి నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం.నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్ననిర్వాహకుల నుంచి నకిలీ మీసేవ సర్టిఫికెట్లు ఐదు, 22 జనన ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు,




మీసేవ ఖాళీ ఒరిజినల్ సర్టిఫికెట్లు 38, రబ్బర్ స్టాంపు, తయారుచేసిన నకిలీ టీసి, 13 బోనఫైడ్లు, షాదీ ముబారక్ కు సంబంధించి తయారు చేసిన నకిలీ జిరాక్స్ కాపీలు, కలర్ ప్రింటర్, ముద్దాయిల రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని వారిపై చట్ట పరంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ దర్యాప్తులో సహకరించిన ఏసీపీ శ్రీనివాస్, సిఐ వెంకటనారాయణ, ఎస్సై రామ్, సిసిఎస్ సిబ్బంది సిఐ అజయ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ అనిల్, గంగ ప్రసాద్, గంగారం శివకృష్ణ లను సిపి అభినందించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

**- మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**నిజామాబాద్, సెప్టెంబర్ 5( ప్రజాగళం ప్రతినిధి )**తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బిగాల గణేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పోరాటంలో భాగంగా శనివారం నిజామాబాద్ నగరంలో యువత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెయ్యి మందికి పైగా యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పాత కలెక్టర్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పూలాంగ్ ఎక్స్ రోడ్, వర్ని ఎక్స్ రోడ్, ఖిల్లా ఎక్స్ రోడ్, పవన్ టాకీస్ రోడ్, నెహ్రూ పార్క్, బస్ స్టాండ్ మీదుగా సాగి తిరిగి పాత కలెక్టర్ గ్రౌండ్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్గా మారిందని, ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని విమర్శించారు.ఏ ప్రభుత్వానికైనా సర్దుబాటు చేసుకునేందుకు కొంత సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూశారని, అయితే ప్రజా సమస్యలు తీవ్రమవుతుండటంతో పోరాట బాట పట్టక తప్పలేదన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల తరఫున



బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని స్పష్టం చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగ యువతకు వెంటనే స్పష్టమైన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనతో పోల్చి చూస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతా శిశు కేంద్రం నుండి రెండున్నర ఏళ్ల బాలుడి కిడ్నాప్

**- చాక్లెట్ కొనిస్తానని బాలుడ్ని ఎత్తుకెళ్లిన మహిళ. - సీసీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**



**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 5 (ప్రజాగళం)**కొన్నినెలల క్రితం నవజాత మృతదేహం డ్రైనేజీలో లభించిన ఘటన మరచిపోకముందే ఓ బాలుడి కిడ్నాప్ సంఘటన కలకలం రేపింది. చాక్లెట్ కొనిస్తానని ఓ మహిళ రెండున్నర ఏళ్ల బాలుడిని కిడ్నాప్ చేసింది. మహిళ బాలున్ని కిడ్నాప్ చేసిన దృశ్యాలు సీసీ ఫుటేజ్ లో రికార్డు కావడంతో మహిళా కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. జిల్లావ్యాప్తంగా పోలీసులను అప్రమత్తం చేసిన ఉన్నతాధికారులు మహిళను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు తమ ఇద్దరి పిల్లలతో జీజీహెచ్ కు అనుబంధంగా ఉన్న మాతా శిశు ఆస్పత్రికి శనివారం ఉదయం వచ్చారు. తల్లిదండ్రులు ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వైద్యులతో మాట్లాడుతున్నారు. ఆ సమయంలో వారి ఇద్దరు పిల్లలు ఆస్పత్రి ఆవరణలో ఆడుకుంటున్నారు. అయితే ఇద్దరిలో రెండున్నరేళ్ల చిన్నబాలుడిని ఓ మహిళ చాక్లెట్



కొనిస్తానని ఆశ చూపి తీసుకెళ్ళింది. కాసేపటికి తల్లిదండ్రులు చూడగా తమ రెండున్నర ఏళ్ల బాలుడు వేదాన్స్ కనిపించకపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. బాలుడు స్థానికంగా లేకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెంటనే 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు మాతా శిశు కేంద్రానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ ను పరిశీలించిన అనంతరం బాలుడిని కిడ్నాప్ చేసిన మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు మహిళకు సంబంధించిన ఫోటోలు పంపించి పోలీసులను అప్రమత్తం చేశారు. వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. రాత్రి వరకు కూడా బాలుడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బాబు కోసం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## బోధన్ లోని 10వ వార్డులో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్, ఫ్లోర్ లీడర్ లు....

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 5:(ప్రజా గళం)**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగాహౌబోధన్ పట్టణంలోని 10వ వార్డులో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లబ్ధిదారుల ఇంటి వద్ద ఇందిర మ్మ ముగ్గు వేసిఅర్హత పొందిన లబ్ధిదారులకు మున్సిప ల్ చైర్ పర్సన్ తూము పద్మావతి,కాంగ్రెస్ పార్టీ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి ఇంటి పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్,పద్మావతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుము శరత్ రెడ్డిలు మాట్లాడు తూ..పేద,మ ధ్యతరగతి కుటుంబాల సొంతిం టి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయం తో లబ్ధిదారులు ఆత్మగౌరవంతో సొంత ఇళ్లను నిర్మిం చుకోవాలని ఆకాంక్షించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కల నెరవేరుతున్నందు కు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నవరం విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తల్లారి నవీన్,కౌన్సిలర్ జహీర్ ఉద్దీన్,శంకర్,మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్,ఇమ్రాన్,జయంత్ తో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులు,





అధికారులు,వార్డు నాయకులు,లబ్ధిదారులు తదితరు లు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పెట్టుకుంటే మసైపోతావ్ రేవంత్ రెడ్డి

**-మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి - విద్యార్థుల భారీ ర్యాలీ**

**ఆర్మూర్ సెప్టెంబర్ 5 (ప్రజా గళం)** విద్యార్థులతో పెట్టుకున్న రేవంత్ రెడ్డి బాగుపడ్డ రోజులు లేవని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విద్యార్థులు నిర్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఆఫ్టర్ ఫ్లాప్ పాలన కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలూటీ చేస్తున్నాడు కానీ విద్యార్థులకు స్కూటీలు పంపిణీ చేయలేదన్నారు. విద్యార్థులు తలుచుకుంటే రేవంత్ రెడ్డి మాడి మసై పోతావు అని ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించన, జాబు లేని క్యాలెండర్ అని విమర్శించారు. విద్యార్థులకు ఐదు లక్షల



భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు ఫీజు రియంబర్స్మెంట్ పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమస్యలు పరిశీలించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విటల్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజారాం యాదవ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి గొప్ప సేవ

**- పాఠశాల కరస్పాండెంట్ యూ నిర్మల**

**- నిర్మల హృదయ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**నిజామాబాద్, సెప్టెంబర్ 05:** (తెలంగాణ వాణి ప్రతినిధి) ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి గొప్ప సేవ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పాఠశాల కరస్పాండెంట్ అలా అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగాజిల్లా కేంద్రంలోనినిర్మల హృదయ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత, ప్రేమ, బాధ్యతాభావాన్ని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవ డా యూ .నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవ సిస్టర్ సరిత సింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఇన్నాలు, తెలుగు మీడియం ఇన్‌చార్జ్ సుందరీ పాల్గొని విద్యార్థులకు తమ విలువైన సందేశాలను అందించారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజ నిర్మాణానికి సంబంధించిన గొప్ప సేవా బాధ్యత అని అన్నారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు, ప్రేమ, అంకితభావం, సహనం మరియు సేవా దృక్పథంతో పనిచేయాలని ఉపాధ్యాయులను ప్రేరేపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, మానవత్వం మరియు దేశభక్తిని పెంపొందించాలని అన్నారు. విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు, వారిని జ్ఞానం, నైపుణ్యం మరియు నైతిక విలువలతో తీర్చిదిద్దడం ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారుఅనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఇన్నాలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ, తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. సిస్టర్ సుందరి మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారి సూచనలను పాటించి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. గురువుల మార్గదర్శకత్వాన్ని జీవితంలో సద్వినియోగం చేసుకొని మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల ప్రేమ, గౌరవం మరియు కృతజ్ఞతలను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, పాటలు మరియు ప్రత్యేక ప్రదర్శనల ద్వారా వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 05 ( నీఘానేత్రం ప్రతినిధి):** పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి మండలం తుర్కల్ల మద్దికుంట గ్రామం లో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ కు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,60 మంది పైగా యువకులు,మహిళలు బిజెపి పార్టీలో భారీగా చేరారు,భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు దేశాభివృద్ధే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీజేపీని మరింత బలోపేతం చేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం జనరల్ సెక్రెటరీ ఉమేష్, స్వామి,రవి, శ్రీనివాస్, నవీన్, సంజీవ్, ఉమేష్, ఎస్కే బషీర్, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- డీజే నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక**



**నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 5 (ప్రజాగళం)** నగరంలోని డీజే నిర్వాకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఏమేరకు ఐదవ టౌన్ పరిధిలో డీజే నిర్వాహకులతో శనివారం సమావేశమయ్యారు. ప్రభుత్వ నిబంధనలు, విధించిన షరతులను తప్పనిసరిగా పాటించాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఐదవ టౌన్ ఎస్ హెచ్ ఓ సునీల్ సూచించారు. ఈ సందర్భంగా టౌన్-5 పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులుగా ఉన్న తరుణ్,అరవింద్ ,సాయి , రంజిత్ ,ఆదిత్య లను ఎస్ హెచ్ ఓ బైండోవర్ చేశారు. ప్రభుత్వం విధించిన నిబంధనలు, షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజే లను వినియోగించరాదని ఎస్హెచ్ఓ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మండలి కోసం వడపోతలు షురూ

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ( ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరఫున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది. పార్టీకి విధేయతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం కూడా ఉంది. మొత్తంగా ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ కేవలం నామినేషన్ ప్రక్రియ మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ వ్యూహాలకు కూడా కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. అందుకే తుది ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శాసన మండలిలో ఖాళీ అయిన.. రెండు స్థానాలను భర్తీ చేసే విషయంపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు మౌనంగా ఉన్నారు. ఈ రెండు సీట్లు కూడా గవర్నర్ కోటాలో భర్తీ చేసేవే కావడం గమనార్హం. ప్రస్తుతం కూటమి సర్కారుకు గవర్నర్ అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో ప్రబుత్వం తీసుకునే నిర్ణయానికి పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండే అవకాశం లేదు. దీంతో ఎవరిని ఎంపిక చేసినా ఇట్టే వారు మండలిలో కూర్చుంటారు. దీంతో నాయకులు మరిన్ని ఆశలు పెట్టుకున్నారు. గతంలో తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎంపిక వివాదం అయింది. సుప్రీంకోర్టు వరకు సాగింది. అయితే.. ఇలాంటి వివాదాలు ఏపీలో కనిపించడం లేదు. దీంతో బాబు నిర్ణయమే ఫైనల్ అన్నట్టుగా ఉంది. ఇది నాయకుల్లో మరిన్ని ఆశలు రేకెత్తిస్తోంది. అయితే.. తాజాగా సీనియర్ నాయకులతో సచివాలయంలో చంద్రబాబు భేటీ అయినా.. ఈ విషయంపై ఆయన ఎక్కడా స్పందించలేదు. ఇది మరింతగా నాయకుల్లో టెన్షన్ పెంచుతోంది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల సమయంలోనూ టీడీపీ కోటాలో ఎంపిక చేసేవారి పేర్లను ఇంతే గోప్యంగా ఉంచారు. ఫలితంగా ఆశలు పెట్టుకున్నవారు.. చివరి వరకు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూశారు. ఎంపిక ప్రక్రియ అయిపోయిన తర్వాత..ఆశలు పెట్టుకున్న అందరూ నిరుత్సాహానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూడా బాబు బాంబు పేలుస్తారా? అనేది చర్చకు దారితీసింది. అలా వద్దని.. సడెన్‌గా పేర్లను వెల్లడిస్తే.. కేడర్‌లో చులకన అవుతున్నామని ఆశావహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని, అయితే.. ఆ నిర్ణయమేదో సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే.. కేడర్‌ను సంతృప్తి పరిచేందుకు.. తమ ఫ్యామిలీలను సంతృప్త పరిచేందుకు కూడా అవకాశం ఉంటుందని అంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు....పాఠశాలలో సమస్యల పరిశీల న.....



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 5: (ప్రజా గళం)**బోధన్ మండలం బిక్నెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశా లను తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యం లో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగా ణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసా లె నాగేష్ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు,తరగతి గదుల పరిస్థితి,విద్యార్థుల సమస్యలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసర మైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు,విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కా రం కోసం తెలంగాణ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వీరేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో కదం తొక్కిన విద్యార్థులు....ఆర్డీవో కార్యాల యం వరకు భారీ ర్యాలీ!

# ఆర్డివో విజయకుమారికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు...



**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 5: (ప్రజా గళం)**కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ బోధన్ పట్టణం లో శనివారం బిఆర్ఎస్వి అధ్యక్షుడు సతీష్ వడ్ల ఆధ్వ ర్యంలో సుమారుహా1200హామంది విద్యార్థులతోహాఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఆర్డీవో విజయకుమారికి వినతిపత్రం అందజేశా రు. తక్షణమే ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్ బకా యిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమాహామాట్లాడు తూ.. దుబారా ఖర్చులకు వందల కోట్లు తగలేస్తున్న ప్రభు త్వానికి,పేద విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి పైసల్లేవా అని నిలదీశారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్,స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్వీ నాయకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మోస్రా రాంమందిరం వద్ద బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు...

**108 అంబులెన్సులో ప్రథమ చికిత్స చేసి,ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన సిబ్బంది...**





**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 5: (ప్రజా గళం)**వర్ని మండలం మోస్రా గ్రామంలోని రాం మందిరం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఎడపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ మండలం ధర్మారం గ్రామానికిచెందిన దొరగంటి రాజన్న(60) అనే వ్యక్తి శనివారం మధ్యాహ్నం నిజామాబాద్ మండలం ధర్మారం గ్రామం నుండి మోస్రా వైపు వస్తుండగా మోస్రారాం మందిర్ వద్దకు రాగానే ఒక్కసారిగా బైక్ అదుపు తప్పికింద పడటంతో రాజన్నకు తీవ్ర గాయాలు అయ్యా యి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించగా,సకాలంలో అక్కడికి చేరుకున్న ఎడపల్లి 108 సిబ్బంది ఈఎంటి లక్ష్మణ్,పైలెట్ ఎజాజ్ హుస్సేన్ లు బాధితుడికి ప్రథమ చికిత్స చేసి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని వైద్యులు, కుటుంబ సభ్యు లు అభినందించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ముందున్న సవాళ్లు!

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెర లేపాయి. తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం, పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నానని ప్రకటించడం, అదే సమయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ ఆయనకు ఫోన్ చేసి ఢిల్లీకి చర్చలకు ఆహ్వానించడం? ఈ పరిణామాలన్నీ రాష్ట్ర కాంగ్రెస్ అంతర్గత సమీకరణాలను, అధికార రాజకీయాల నడతలను, భవిష్యత్ వ్యూహాలను ప్రశ్నార్థకంగా నిలబెట్టాయి.

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి కేవలం స్థానిక సంస్థలోని ఒక హోదా మాత్రమే కాకుండా, ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ ప్రభావం, నాయకత్వ సమన్వయం, కేడర్ మనోభావాల ప్రతిబింబంగా మారింది. జీవన్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం కలిగిన నేత. ఎమ్మెల్యేగా, మంత్రిగా, శాసనసభలో ప్రతిపక్ష ధ్వనిగా తన ముద్ర వేశారు. కాంగ్రెస్ పార్టీ బలహీన దశల్లో కూడా పార్టీ పట్ల విశ్వాసం కోల్పోకుండా నిలిచిన నాయకుల్లో ఆయన ఒకరు. 2014లో తెలంగాణ ఏర్పాటుకు అనంతరం కాంగ్రెస్ ఎదుర్కొన్న రాజకీయ సంక్షోభాల్లోనూ, 2018లో భారీ పరాజయానంతరం పార్టీ పునర్నిర్మాణం లోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నేతలకు సముచిత గౌరవం లభిస్తుందనే అంచనాలు సహజమే. అయితే జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి విషయంలో ఆయనకు ఎదురైన అనుభవం ఆ అంచనాలను దెబ్బతీసిందనే భావన ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య, పార్టీల బలం, కౌన్సిలర్ల సమీకరణాలు? ఈ అంశాలు చైర్‌పర్సన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించాయి. స్థానికంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మెజారిటీకి చేరువలో ఉన్నా, ప్రత్యక్ష ఎన్నికల తర్వాత రాజకీయ చర్చలు, మైత్రి యత్నాలు, క్రాస్ ఓటింగ్ అనుమానాలు వంటివి వాతావరణాన్ని ఉద్రిక్తం చేశాయి. ఈ సందర్భంలో భాజపా, భారాసా, కాంగ్రెస్ మధ్య స్థానిక స్థాయిలో జరిగిన సంప్రదింపులు కూడా ప్రాధాన్యం సంతరించు కున్నాయి. ముఖ్యంగా భారాసా నుంచి గెలిచి తరువాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్‌కు అనుకూలంగా పని చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రాధాన్యత జీవన్ రెడ్డి వర్గాన్ని కలవరపరిచాయి. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నేతను పక్కనపెట్టి, ఇటీవల చేరిన నాయకుడికి అవకాశమిస్తే కేడర్‌లో ఏ సందేశం వెళ్తుందన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఇక్కడ ఒక కీలక అంశం రాజకీయ పునర్వ్యవస్థీకరణ. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు విస్తరణ వ్యూహాన్ని అనుసరించడం సహజం. ఇతర పార్టీల నుంచి నాయకులను ఆకర్షించడం, స్థానిక బలాలను సమీకరించడం, ఎన్నికల లాభనష్టాలను దృష్టిలో పెట్టుకోవడం? ఇవి అధికార రాజకీయాల భాగం. అయితే ఈ ప్రక్రియలో పాత కేడర్ మనోభావాలు దెబ్బతినకుండా చూడటం కూడా సమానంగా అవసరం.

జీవన్ రెడ్డి అసంతృప్తి ఈ సమతౌల్యం లోపించిందనే సంకేతాన్ని ఇస్తోంది. జీవన్ రెడ్డి "పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నాను" అని చెప్పడం కేవలం భావోద్వేగ వ్యాఖ్య కాదు; అది ఒక రాజకీయ హెచ్చరికగా కూడా చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో పార్టీ మార్పులు కొత్త విషయం కావు. గత దశాబ్దంలో అనేక మంది నేతలు తమ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పార్టీలను మార్చారు.

# ఇక బెజవాడలో మెట్రో అడుగులు



విజయవాడ: ఏపీ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలకమైన భూసేకరణకు తొలి అడుగు పడింది. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ టీమ్ గన్నవరం ప్రాంతంలో పర్యటించింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఫేజ్-1 భాగంగా మొదటి కారిడార్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ప్లాన్ చేశారు. ఈ రూట్‌లో గన్నవరం దగ్గర నిర్మించాల్సిన మెట్రో స్టేషన్‌ల కోసం 1.35 ఎకరాలను భూమి అవసరం ఉందని గుర్తించారు అధికారులు. గన్నవరంలోనే హెచ్‌సీఎల్ పక్కనే ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లైవ్‌స్టాక్ యూనిట్ దగ్గర మొత్తం 61.15 ఎకరాల భూమి ఉంది. దీనిని మెట్రో డిపో నిర్మాణం కోసం సమీకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సమీకరణకు సంబంధించి మెట్రోరైలు కార్పొరేషన్ ప్రతినిధులు గన్నవరం తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. అక్కడ స్థానికంగా భూసేకరణ రైతుల వివరాలు, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖను కోరారు. అలాగే ప్రతిపాదిత భూముల్లో కొలతలు కూడా తీసుకున్నారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి దశలో కారిడార్ 1ఏ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ఉంది. 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ప్లాన్ చేశారు. మొత్తం దూరం 38.40 కి.మీ కాగా.. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.11,009 కోట్లుగా ఉంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. రెండో దశలో భాగంగా విజజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి (రిజర్వాయర్ స్టేషన్) దూరం: 27.75 కి.మీ ప్రతిపాదించారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలిదశలో చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ కింద కృష్ణా, ఎన్టీఆర్ రెండు జిల్లాల పరిధిలో 82.66 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com